నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY , OCTOBER 26, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES



వేములవాడ: ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ పోయినట్లే

- కర్ణాటకలో రైతులు విద్యుత్ కోసం కొట్లాడుతున్నరు
- 24గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌కే ఓటు వేద్దాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- వేములవాడ అభివృద్ధి బాధ్యత నాదే
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు .. IIలో
- వేములవాడ పట్టణంలో ఇంటింటా ప్రచారం

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇక కరెంట్ పోయినట్లేనని, కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో రైతులు కరెంట్ కోసం కొట్లాడుతున్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌కే ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే దేశంలోని అన్ని పార్టీలతో కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. వేములవాడ పట్టణంలోని 9వ వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి బుధవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. **- వేములవాడ, అక్టోబర్ 25**

# కమలంలో కల్లోలం

మొదటి నుంచీ పనిచేసిన వారికి మొండిచేయి



- పారాచూట్ నాయకులకు టికెట్లు
- పార్టీ సిద్ధాంతాలకు తిలోదకాలు
- బీజేపీ శ్రేణుల్లో అయోమయం
- బండి, ఈటల ఉన్న జిల్లాలోనే న్యాయం జరగడం లేదని చర్చ
- ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు
- కొనసాగుతున్న రాజీనామాల పర్వం
- అంతర్మథనంలో క్షేత్రస్థాయి నాయకత్వం .. 2లో

కమలం పార్టీలో కల్లోలం రేగుతున్నది. తాజాగా శాసనసభ అభ్యర్థుల టికెట్ల కేటాయింపుపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆది నుంచీ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న వారిని కాదని.. కొత్తగా ఊడిపడిన పారాచూట్ నాయకులకు టికెట్లు ఇవ్వడం పార్టీ శ్రేణులను కంగుతినిపించింది. కష్టపడిన వారికే టికెట్లంటూ ఇన్నాళ్లు చెప్పిన నాయకత్వం, ఇప్పుడు సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై క్యాడర్‌లో ఆగ్రహం కనిపిస్తున్నది. స్వయంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, అలాగే ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ రాజేందర్ ఉన్న జిల్లాలోనే ఈ పరిస్థితి ఉంటే.. కష్టపడినోళ్లకు న్యాయం ఎప్పుడు జరుగుతుందన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్న భావనతో ఇప్పటికే రాజీనామాల పర్వం మొదలు కాగా, క్షేత్రస్థాయి నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించుకోవడానికి మెజార్టీ నియోజకవర్గాల్లో శ్రేణులు సమాయత్తం అవుతున్నట్లుగా పార్టీలోనే చర్చ జరుగుతుండగా, ఇంకా టికెట్లు కేటాయించని నియోజకవర్గాల్లో ఏం జరుగుతుందో అన్న ఆందోళన వ్యక్తమవుతున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# కాంగ్రెస్‌వి భరోసా లేని పథకాలు

.. 8లో

- మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్





గన్నేరువరం: జంగపల్లిలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్

వేములవాడ రూరల్: బొల్లారంలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

# కారు.. ప్రచార జోరు

..మధ్యపేజీలో



- దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- ఊరూరా ప్రచారం.. జనంతో మమేకం
- కలియదిరుగుతున్న అభ్యర్థులు.. రోడ్‌షోలు, ర్యాలీలు
- పల్లె, పట్టణాల్లో పెరుగుతున్న మద్దతు.. బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ తీర్మానాలు
- పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీగా వలసలు
- ఎల్లారెడ్డిపేటలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు
- పార్టీ కార్యకర్తలతో సమావేశం.. దిశానిర్దేశం
- వేములవాడ మండలంలో అభ్యర్థి చల్మెడ విస్తృత ప్రచారం

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కారు జోరు పెంచింది. సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో దూసుకుపోతున్నది. ఇప్పటికే ఓటర్లకు దగ్గరైన గులాబీ సేన, మరింత స్పీడ్‌తో జనంలోకి వెళ్తున్నది. సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ తరఫున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. మ్యానిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించి, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇక వేములవాడ రూరల్ మండలంలో లింగంపల్లి, హన్మాజీపేట, బొల్లారం, మల్లారం గ్రామాల్లో అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు కలియదిరిగారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించగా, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. **- రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ)**

## కారుకు ఓటేస్తేనే 24 గంటల కరెంట్

- కాంగ్రెస్‌కు వేస్తే 3 గంటలే • ప్రజలారా ఆలోచించి ఓటేయండి .. 8లో
- మంచి చేసిన కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయండి
- ఆయన పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష • వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు • పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

గంగాధర: మధురానగర్‌లో మాట్లాడుతున్న చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాటలే

- ఆ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎక్కువ.. ఓట్లు తక్కువ
- రాహుల్ గాంధీ పర్యటన అట్టర్ ఫ్లాప్
- ఆయనకు దోశలేయడానికి టైమున్నది.. కానీ అంజన్న దర్శనానికి లేదా..? .. 8లో
- కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష
- చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- మధురానగర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం